RNI NO. APTELL/ 2006/18110
ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
# ప్రజాగళం
తెలుగు దినపత్రిక
నిజామాబాద్ సంపుటి : 20 సంచిక : 271 ఆదివారం 16 ఆగష్టు 2026 పబ్లిషర్ : కొక్కు రవికుమార్ krk7018@gmail.com పేజీలు :4 రూ॥ 1/-

### మునుగోడులో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

నల్లగొండ: 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ముఖ్య నాయకులు ఈ జెండా పండుగ కార్యక్రమానికి హాజరయ్యారు. మునుగోడు శాసనసభ్యులు శ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగిరేసి జనగణమన గీతాలపన చేశారు.. ఎమ్మెల్యేతో పాటు ప్రతి ఒక్కరు జెండాకు సెల్యూట్ చేసి గీతాలాపన చేశారు.

### ఖమ్మంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఖమ్మం: పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ 80వ.భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి స్వాత్రంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎర్రకోట వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిల్లీలోని ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ప్రధాన మంత్రిగా వరుసగా 13వసారి జాతీయ జెండాను ఎగురవేశారు ప్రధాని మోదీ. అనంతరం, జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. తన ప్రసంగానికి ముందు త్రివిధ దళాలతో పాటు దిల్లీ పోలీసు సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. ప్రధాని మోదీ జెండా ఎగురవేసే సమయంలో స్వదేశీ 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్‌తో 21- గన్ సెల్యూట్ కాల్పులు జరిపారు. అంతకుముందు, ప్రధాన మంత్రి రాజ్‌ఘాట్‌కు చేరుకుని జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.



2 లో

## గోల్కొండ కోటపై జాతీయ జెండా ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని గోల్కొండ కోటపై జాతీయ జెండా ఎగురవేశారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం రాష్ట్ర ప్రజలకు ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకు ముందు గోల్కొండ కోటకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమరయోదులను నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పేదవాడికి ఆకలి నుంచి విముక్తి.. రైతుకు అప్పుల నుంచి విముక్తి.. మహిళకు ఆర్థిక స్వేచ్ఛ.. యువతకు ఉపాధి.. బలహీన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థమని సీఎం రేవంత్ అన్నారు. మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు చూపిన మార్గం.. స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, విజ్ఞానం, సాంకేతిక రంగాలకు వేసిన

2 లో












## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం..

### లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్

తెలంగాణ రాష్ట్రంలో 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. సంగారెడ్డిలోని అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర నేతలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఒకేసారి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ ఏర్పాట్లు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్ధిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం పెరగడంతో పాటు లబ్ధిదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం చెబుతోంది. లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

2 లో

## 1049 ఎకరాల భూ రికార్డులు తారుమారు?

### బొంరాస్‌పేట రైతుల ఆందోళన

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో భూ రికార్డుల వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తమ భూములను కబ్జా చేసి, రెవెన్యూ రికార్డులను మార్చేశారంటూ శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. బొంరాస్‌పేటలో సుమారు 1,049 ఎకరాల భూములకు సంబంధించిన రికార్డులను తారుమారు చేశారని రైతులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హైవేపై కూడా నిరసన చేపట్టారు. తమ భూములను 22ఏ కింద నిషేధిత జాబితాలో చేర్చారని రైతులు ఆరోపిస్తున్నారు.

2 లో



## పండుగ వాతావరణంలో అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

2 లో

- డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులతో మరింత పారదర్శకత, జవాబుదారీతనం.
- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడి.
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు.

## ప్రకృతి బీభత్సం.. 5 మంది జవాన్లు గల్లంతు, నలుగురు మృతి..

ఈశాన్య రాష్ట్రమైన అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర విపత్తును సృష్టించాయి. అకస్మాత్తుగా సంభవించిన వరదలు (ఫ్లాష్ ఫ్లడ్స్) , కొండచరియలు విరిగిపడటంతో సైన్యానికి చెందిన ఐదుగురు జవాన్లు గల్లంతు కాగా, రోడ్డు నిర్మాణంలో నిమగ్నమైన నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు శనివారం వెల్లడించారు. శుక్రవారం ఆలస్యంగా కురిసిన కుండపోత వర్షం వల్ల ఈ రెండు విషాదకర ఘటనలు చోటుచేసుకున్నట్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ అధికారులు తెలిపారు. దిబాంగ్ వ్యాలీ జిల్లాలోని పసు పానీ ఆర్మీ క్యాంప్ పరిధిలో ఉన్న 5వ గ్రెనేడియర్ దళానికి చెందిన రెండు షెల్టర్లను అకస్మాత్తుగా వచ్చిన వరద ఉధృతి కొట్టుకుపోయింది. ఈ ప్రమాదంలో మొత్తం ఏడుగురు ఆర్మీ సిబ్బంది వరద నీటిలో కొట్టుకుపోగా, వారిలో ఇద్దరిని రక్షించగలిగారు. మిగిలిన ఐదుగురు సైనికుల జాడ ఇంకా లభించకపోవడంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు.

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి. - ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు.

నిజామాబాద్, ఆగస్టు 15 ( ప్రజాగళం ప్రతినిధి) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్ట హాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శిం చారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఆర్టీసీ, విద్యుత్, పౌర సరఫరా లు, హౌసింగ్ తదితర శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశం సాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు, టైం స్కూల్ చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారు లను ముఖ్య అతిథి పి.సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్రాద్ తండాలో ఘనంగా స్వతంత్ర వేడుకలు

### జెండాను ఎగరవేసిన సర్పంచ్ నందిని సంతోష్ నాయక్.

ఆర్మూర్ ఆగస్టు 15 (ప్రజాగళం) మాక్లూర్ మండలం అమ్రాద్ తాండ గ్రామంలో 80 వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం గ్రామ సచివాలయ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ నందిని సంతోష్ నాయక్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ స్వతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. త్యాగదనులు, వీరులు పోరాడి తెచ్చుకున్న స్వతంత్రం అన్నారు. ఈ సందర్భంగా త్యాగదనుల గురించి కొనియాడారు. విద్యార్థులకు అంశాలలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం మిఠాయిలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్ నాయక్ వార్డు సభ్యులుసుజాత ,మంజుల,కమల, మధు, గంగూబాయి, గణేష్, మహేందర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు రవి, శంకర్,రంజనాయక్,మోహన్,నర్సింగ్,వసంత, కిషన్ ,శ్రీనివాస్ నాయక్ కార్యదర్శి స్నేహ,కారోబార్ మాన్ సింగ్ , ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
ఆదివారం
16 -08-2026

## సంపాదకీయం

# స్వాతంత్ర్య దినోత్సవ శంఖారావం

79 సంవత్సరాల కిందట మనం ఆశల వసంతాగమన పండుగ చేసుకున్నాం. మనకు అత్యుత్తమ వేళ అది. ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ అర్ధరాత్రి నిశీథివేళ అందరి మనస్సులలో తొణకిసలాడిన భావాన్నే వినిపించారిలా... "భవిష్యత్తుకు మనం చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుకోవలసిన సమయం" అన్నారు. ఒక నూతన దేశాన్ని నిర్మించుకోవాలని మన కర్తవ్యం నిర్దేశించింది. సువిశాలమైన వైవిధ్యభరితమైన భారతదేశం వలసవాద గుదిబండను వదిలించుకుని ఎన్నడూ లేనంత ఐకమత్యంగా నిలిచింది. దేశ విభజన విషాదాలకు కారణమైన శక్తులను అధిగమించి మనం సమైక్యంగా నిలవడమే విద్యుక్త ధర్మంగా వచ్చిన పరిస్థితి. మనం చేపట్టిన బృహత్తర కర్తవ్యాన్ని చూసి యావత్ ప్రపంచ ప్రజానీకం విస్మయం చెందారు. మన జనాభా పరిణామం, వారిలో వైవిధ్యాలు చారిత్రక సవాళ్లుగానే వున్నాయి. రాజ్యాంగ పరిషత్తు సభ్యులుగా వ్యవహరించిన మన స్వతంత్ర యోధులు దీనికి ఒక తేలికైన పరిష్కారం కనుగొన్నారు. అదే పౌరసత్వం అనే సాధనం. విభిన్న మతాలు, భాషలు, కులం, సంస్కృతి, ప్రాంతీయ అసమానతలు వంటి వాటితో ముక్కలై వున్న వైవిధ్య భరిత ప్రజానీకం భారతీయ పౌరులుగా సమాన ఉమ్మడి పౌరసత్వం పొందగలిగారు.? ఇప్పుడు మనం వెనక్కు తిరిగి చూసుకుంటే నాటి మన ఆశావసంతం స్థానంలో అసంతృప్తి శీతల మేఘాలు అలుముకోవడం కనిపిస్తుంది. అత్యంత ఘోరమైన కాలంగా చెప్పదగిన కాలంలో అత్యధిక ప్రజానీకం చిక్కుకుపోయి వున్నారు. ప్రపంచంలోనే అత్యధిక స్థాయిలో ఆర్థిక అసమానతలు అలుముకున్న వాస్తవం మనల్ని పట్టి కుదుపుతున్నది. ఏదో కొద్ది మంది కుబేరులు, సర్కారీ దన్ను కలిగిన కార్పొరేట్లు మాత్రమే చుక్కలు తాకేంత సంపదలు గుట్టలు పోగుపోసుకుంటున్నారు. ఆ ఒక్క శాతం దేశంలో 40 శాతం సంపద అనుభవిస్తున్నారు. మరో సగం మంది జనం అనాథలుగా కనీస జీవన స్థాయికి దిగువన బతుకులీడుస్తున్నారు. విద్యా వైద్యాలు అందకుండా పోయి అంతకంతకూ కునారిల్లుతున్నారు. శారీరక సామర్థ్యం వుండి కూడా నిరుద్యోగులుగా అరకొర ఉద్యోగులతో వట్టిపోతున్నారు. ఎప్పటికీ అందని ఉద్యోగావకాశాల కోసం పట్టభద్రులు, ఆ పై చదువుల ఉన్నత విద్యావంతులు, పరిశోధక డాక్టర్లు బారులు కట్టే సంఖ్య ప్రపంచంలోకెల్లా బహుశా భారతదేశంలోనే అత్యధికంగా వుంటుంది. ఇలాంటి పరిస్థితి మటుమాయం చేయలేని ఘర్షణలకు దారితీస్తుందని చెప్పడానికి పెద్ద మహావిజ్ఞానులు కానక్కర్లేదు. ఇది దేశంలో అంతర్గత వ్యవస్థాగత సంక్లిష్టతలను ఇంకా తీవ్రం చేస్తుంది. కేవలం మరింత అరమరికలు లేకుండా మాట్లాడుకోవడం ద్వారా మాత్రమే అలాంటి ఘర్షణలు, ఉద్రిక్తతలు ఉపశమిస్తాయి. ? రాజ్యాంగంలో మనం రూపొందించుకోవాలని, తీర్చిదిద్దుకోవాలని ఎంచుకున్న ప్రజాస్వామ్య భావనతో ప్రస్తుత పాలక వ్యవస్థ భాగం పంచుకోలేదు. ఇప్పుడు నాటకం నడిపిస్తున్నామని భావించే సూత్రధారులుగా చెప్పుకునే వారి సైద్ధాంతిక పితామహులకు ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులంటేనే ఎప్పుడూ ఏహ్యాభావం. ఏకపక్ష ఆధిపత్యం, సర్వ కేంద్రీకరణ, ప్రజలకూ రాష్ట్రాలకూ నామమాత్రపు అధికారాలు వుండాలనే విశ్వాసానికి విధేయులు వారు. భారత దేశం వంద చిన్న చిన్న విభాగాలుగా వుండాలని ఆర్ఎస్ఎస్ వాదించింది. భారతీయ సమాజంలో వ్యక్తమయ్యే సహజసిద్ధ భిన్నత్వాన్ని తోసిపుచ్చి తమ ఏకపక్ష నిర్దేశాన్ని రుద్దడమే ఇందులో ఆంతర్యం. విశాల ప్రజారాశులపై అసమానతలు, అగచాట్లు కుమ్మరించే విధంగా ఆర్థిక అయోమయం సృష్టించిన వారు తాము అధికారంలోనే కొనసాగడం కోసం ప్రజలలో విభజనలు తీసుకురావాలని చూస్తున్నారు. ఆర్థిక అసమానతల కారణంగా అట్టడుగున వున్న ప్రజలు ఆర్థిక సామాజిక సంక్షేమం మృగ్యమై పోయింది. దీనివల్లనే మన దేశ స్వాతంత్రం, రాజకీయ సార్వభౌమత్వం ముప్పునెదుర్కొనే పరిస్థతి ఏర్పడింది. విభజన కార్యకలాపాలకు కావలసిన భూమిక ఏర్పడింది.? మన దేశ స్వాతంత్ర్య సమయంలో మన సార్వభౌమత్వాన్ని దృఢతరం చేసుకోవడం కోసం వలస వ్యవస్థ విచ్ఛిన్నం, స్వతంత్ర విదేశాంగ విధానం మార్గంగా ఎంచుకున్నాము. ఇది అద్భుతమైన ఫలితాలిచ్చింది. పేదరికం, అభివృద్ధి లేమితో కష్టాలనెదుర్కొంటున్న నవ స్వతంత్ర దేశాల ఆకాంక్షల సాధనలో మనం అగ్రభాగాన నిలిచాం. సామ్రాజ్యవాద పెత్తనాలను ఎదుర్కొంటూ శాంతి కోసం పోరాడటమే ఆ విధానానికి మూల సూత్రంగా వుందంటే అదేమీ యాదృచ్ఛికం కాదు.? అయితే ఈ రోజున ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఆ విధానాన్ని వదిలేసింది. అమెరికా సామ్రాజ్యవాదంతో నిర్ణయాత్మకంగా జతకట్టే విధంగా మారింది. ఇజ్రాయిల్ బిగి కౌగిలిలో చేరడం వారు ఎంచుకున్న ఒక మార్గం. గాజాలో ఇజ్రాయిల్ మారణకాండ, వెస్ట్ బ్యాంక్, జెరూసలేం ఆక్రమణ పథకాలకు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ఇజ్రాయిల్‌తో, అమెరికా–ఇజ్రాయిల్ కూటమితో ఇంకొందరు కూడా ఏకీభవించారు. అయితే ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ ఒక్కటిగా యుద్ధం చేయడంతో ఇది మారింది. ఇరాన్ సైనిక ప్రతిఘటన స్థాయి, కేవలం ఇజ్రాయిల్‌నే గాక మొత్తం గల్ఫ్‌లో అమెరికా స్థావరాలన్నిటినీ ఢీకొనడంతో ఈ ప్రాంతంలో దీర్ఘ కాలంగా కొనసాగుతున్న అమెరికా ఆధిపత్యానికి గండి పడినట్టయింది.? భారత దేశమే గనక స్వతంత్ర విదేశాంగ విధానం అనుసరించుతున్నట్టయితే ఈ సైనిక ఘర్షణ పరిష్కారంలో దౌత్యపరమైన పాత్ర నిర్వహించగలిగి వుండేది. ఇది భారత దేశ ఇంధన భద్రతను దెబ్బ తీయసాగింది. ఇరాన్, రష్యాల నుంచి చమురు సహజ వాయువులు హర్మూజ్ జలసంధి ద్వారా సరఫరా కాలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇది మన వంటిళ్లను దెబ్బతీసింది. అయితే కోరికోరి అమెరికాకు లోబడిపోవడం, నక్కజిత్తుల ఇజ్రాయిల్ విషయంలో అగమ్య స్థితికి లోనవడం మనను పూర్తిగా చిక్కుల్లో పడేసింది. మన రాజకీయ సార్వభౌమత్వమే అలాంటి గడ్డు స్థితిలో పడటంతో మనం ప్రధానంగా అమెరికా నుంచి మరిన్ని ఒత్తిళ్లకు గురికావలసిన స్థితి ఏర్పడింది. సుంకాలు, వాణిజ్య విధానాల విషయంలో మన ఎగుమతులు దెబ్బతినగా మన మార్కెట్లలోకి దిగుమతులకు అనుకూలత ఏర్పడింది. దానివల్ల మన శ్రామికులకు ప్రత్యేకంగా రైతులకు ఇది విపరీత పర్యవసానాలు కల్పించింది. ఆర్ఎస్ఎస్ ఎప్పుడైనా మెజారిటీ మతాధిక్యవాద సిద్ధాంతాన్ని, బ్రాహ్మణీయ ఆచార పద్ధతులను సామాజిక దృక్పథంగా ప్రతిపాదిస్తున్నది. మన స్వాతంత్రానికి సాగిపోయే క్రమంలో విభిన్న అస్తిత్వాలకు లోటు లేకపోయినా అందరినీ కలుపుకుని సమ్మిళితం చేయడంపైనే ఎప్పుడూ ప్రయత్నం జరిగింది. ఆర్ఎస్ఎస్ విషయానికొస్తే విభజించడం, వెలిపెట్టడం విధానంగా వుండేది. ప్రస్తుతం అన్ని రాజ్యాంగ వ్యవస్థలలో బిజెపి ద్వారా దానికి లభించిన రాజకీయాధిక్యత స్థాయిని బట్టి ఇప్పుడు అంతర్గత ఘర్షణలు పరాకాష్టకు చేరుతున్నాయి. ఆదివాసులు, దళితులు, ముస్లింలు, మహిళలు అందరికన్నా ఘోరంగా నష్టపోతున్నారు. వీటికి సమర్థనగా పాతకాలపు పురాణాలను తీసుకురావడం జరుగుతున్నది. తమ సైద్ధాంతిక విధానాన్ని మొత్తంగా సమర్థించుకోవడం కోసం మరిన్ని వక్రీకరణలు జోడించబడుతున్నాయి.? అందువల్ల ఈ స్వాతంత్ర్య దినోత్సవం మన ప్రజల సమైక్యత, సమ్మిళిత భావన కోసం పోరాడేందుకు పునరంకితమవ్వాలనే సందేశం ఇస్తున్నది. మెజారిటీవాద విధానాలలో ఆధిపత్యం, అది కూడా ముఖ్యంగా బలప్రయోగం ద్వారా ఆధిపత్యం వహించడం అంతర్భాగంగా వుంటుంది. రాజ్యాంగంలో స్వతంత్రమైనవిగా చెప్పబడిన వ్యవస్థలను మాయోపాయాలతో లోబర్చుకోవడం ద్వారా ఈ ప్రాబల్యం చిక్కుతుంది. అయితే ప్రస్తుత ఆధిక్యత తర్కబద్ధ ప్రభావం మేరకు అవి తమ ఆధిక్యతను రుద్దేవిగా వుండకపోతే వాటి స్వతంత్రత అనేదాన్ని విశ్వసించదు, అలాంటి మాయోపాయాలకు అతి పెద్ద కేంద్రంగా ఎన్నికల సంఘం (ఇసిఐ) కనిపిస్తున్నది. ఓటరు జాబితాల మాయజాలం ఏ స్థాయికి చేరిందంటే ఇప్పుడు ఓటర్లు తాము కోరుకున్న ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంగాక ప్రభుత్వం తన ఓటర్లను ఎంచుకునే పరిస్థితి వచ్చింది. ప్రజలకు హామీ ఇవ్వబడిన ఓటు హక్కు ఇందుకు ఫణంగా పెట్టబడుతున్నది.? భయోత్పాత వాతావరణం సృష్టించడం ద్వారా కూడా ఆధిపత్యం రుద్దబడుతున్నది. ఈ సైద్ధాంతిక చట్రానికుండే నయా ఫాసిస్టు లక్షణాలను పూర్తి స్థాయిలో ప్రయోగించడం జరుగుతున్నది.

# న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ పతాకవిష్కరణ..



నిజామాబాద్,ఆగస్ట్ 15,ప్రజాగళం: 80 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా న్యాయవాది పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ అద్వయ్యంలో నగరం లోని సరస్వతి నగర్ లో గల కార్యాలయం వద్ద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ ఎందరో మానీయుల ఉద్యమ ప్రాణ త్యాగ ఫలితం గా సాధించిన బ్రిటిష్ వలస వాదుల నుండి స్వతంత్రని సాధించి నేడు స్వచ జీవనాన్ని గడుపుతున్నామని దేశ సార్వభౌమత్వానికి సవాలు గా మారిన పాక్ ప్రేరేపిత తీవ్ర వాదాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం సమర్థవంతంగా తిప్పి కొట్టిందని సైన్యం ధైర్య సాహసం అభినందనీయం నేటి యువత దేశ భక్తుతో దేశ అభివృద్ధి కోసం ముందుకు సాగాలన్నారు కార్యక్రమం లో పరిషత్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేధార్ పడిగేల వెంకటేశ్వర్ సి సాయిరెడ్డి నారాయణ దాస్ సుదర్శన్ రెడ్డి ఎర్రం విగ్నేష్ జయసింహ పూపాల విజయ్ పిండం రాజు ఉదయ్ కృష్ణ గోవర్ధన్ ప్రభాకర్ హనుమంత్ రెడ్డి సింగం అంజలి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పండుగ సందర్భంగా పాఠశాలకు ఆర్థిక సహాయం

## రూ.50 వేల విరాళం అందించిన పూర్వ విద్యార్థి పడమటి సుమన్



డిచ్‌పల్లి, ఆగస్టు 15 :స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం సుద్దులం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి, గ్రామ ప్రముఖులు ఆర్థిక సహాయం అందించారు. పూర్వ విద్యార్థి పడమటి సుమన్ (రక్షణ రావు) పాఠశాల అభివృద్ధి కోసం రూ.50,000 చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారంకు అందించారు. అదేవిధంగా విద్యార్థుల క్రీడా సామగ్రి కొనుగోలు కోసం మరో రూ.2,000 ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి శ్రీరాముల లక్ష్మీ నరసయ్య రూ.11,000, జీనియస్ నారాయణ రెడ్డి రూ.11,000, భానగారి భూషణ్ రెడ్డి రూ.11,000, చెవిటి నరేష్ (ఉప సర్పంచ్) రూ.11,000, హెున్నాజిపేట్ సురేందర్ రెడ్డి రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. "మన పాఠశాల – మన బాధ్యత" అనే భావనతో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడంతో పాటు వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని సర్పంచ్ హేమలత, ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు జక్కు లక్ష్మి, లక్కం మనోజ్ రెడ్డి, భానగారి భూషణ్ రెడ్డి, వాల్గాట్ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థి పడమటి సుమన్‌తో పాటు గ్రామ ప్రముఖులకు శాలువాతో సన్మానించి, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## గోల్కొండ ల్కొండ కోటపై

# జాతీయ జెండా

పునాదుల స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యాలుగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి 32 నెలలు పూర్తయింది. దెబ్బతిన్న వ్యవస్థలను గాడిలో పెట్టిన మా ప్రభుత్వం సంక్షేమాన్ని విస్తరించింది. అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించింది. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన విధానాలు, చట్టాలు, భారీ ప్రాజెక్టులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలకు బలమైన పునాదులు వేసింది. రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించే కార్యక్రమాలు తలపెట్టిందని రేవంత్ తెలిపారు. 32 నెలల ప్రజాపాలన ఫలితాలు రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో స్పష్టంగా కనిపిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 2025–26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం దాదాపు 91 శాతం పెరిగిందన్నారు. రైతు బాగుంటేనే మనం బాగుంటామని ప్రభుత్వం భావిస్తోందని.. అందుకే రైతంగానికే ఎక్కువ ప్రధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీతో 25 లక్షల కుటుంబాలకు రుణభారం నుంచి విముక్తి కల్పించామన్నారు. మన రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. వరి సాగు విస్తీర్ణం, ఉత్పత్తిలో పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్--1గా నిలిచారని తెలిపారు. యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవడంతో ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించిందన్నారు.

## 1049 ఎకరాల భూ రికార్డులు తారుమారు?

# బొంరాస్‌పేట రైతుల ఆందోళన

అంతేకాకుండా తప్పుడు రికార్డులను సృష్టించి ఒకరి భూమిని మరొకరి పేరుపై అక్రమంగా బదలాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. భూములు ఖాళీ చేయాలంటూ రెవెన్యూ అధికారులు నోటీసులు పంపడంతో తమ పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆందోళన చేస్తున్న సమయంలోనే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కాన్వాయ్ అదే మార్గంలో వెళ్లింది. దీంతో రైతులు ఆయనను కలిసి తమ సమస్యను వివరించేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వెంటనే ట్రాఫిక్‌ను క్లియర్ చేసి కాన్వాయ్‌ను అక్కడి నుంచి పంపించారు. రైతుల సమస్యపై రాజకీయ పార్టీల నేతలు స్పందించడంతో ఈ వ్యవహారం మరింత హాట్ టాపిక్‌గా మారింది. రైతుల ఆందోళనకు బీఆర్ఎస్, బీజేపీ నేతలు మద్దతు ప్రకటించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందిస్తూ.. ఒకరి భూమిని మరొకరి పేరుపై ఎలా బదలాయిస్తారని ప్రశ్నించారు. భూ రికార్డుల వ్యవహారంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 వేలకు పైగా పట్టాలను రైతులకు తెలియకుండానే 22ఏ జాబితాలో చేర్చారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2028లో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయిన తర్వాత బొంరాస్‌పేట భూములను రైతులకు తిరిగి ఇప్పిస్తామని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా రైతుల ఆందోళనపై స్పందించారు. 22ఏ జాబితాలో భూములను చేర్చి ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. బ్రోకర్లు, కొందరు అధికారులు కలిసి భూములను కాజేస్తున్నారని ఆయన విమర్శించారు. రైతులకు న్యాయం జరిగే వరకు సమస్యను లేవనెత్తుతామని స్పష్టం చేశారు. మరోవైపు ప్రభుత్వం మాత్రం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతోంది. ఎలాంటి వివాదాలు, కోర్టు కేసులు లేని భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. 22ఏ భూముల వివాదాలపై ఇప్పటికే ప్రభుత్వం సమీక్ష నిర్వహించిందని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే బొంరాస్‌పేటలో 1,049 ఎకరాల భూములపై రైతులు చేస్తున్న ఆరోపణలకు సంబంధించి పూర్తి స్థాయి విచారణ, అధికారిక రికార్డుల పరిశీలన తర్వాతే అసలు వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. అప్పటివరకు ఈ వ్యవహారం రాజకీయంగానూ, రైతుల హక్కుల పరంగానూ తీవ్ర చర్చకు దారితీస్తోంది.

# 'స్కూల్ ఠీక్ కరో' క్యాంపెయిన్‌ను ప్రారంభించనున్న అభిజీత్ దీప్కే

న్యూఢిల్లీ : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగాకాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే 'స్కూల్ ఠీక్ కరో' (పాఠశాలలను బాగు చేయండి) ప్రచారాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలోని హింగోలిలోని తన స్వగ్రామమైన సంతుక్ పింప్రిలో ఈప్రచారాన్ని ప్రారంభించనున్నామని ప్రకటించారు. తన గ్రామానికి బయలుదేరే ముందు, శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏపార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాలను, ప్రమాణాలను మెరుగుపరచడంలో రాజకీయ పార్టీలు తగినంత కృషి చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం విద్య గురించి మాట్లాడాల్సిన అవసరం ఉందని ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. అధికారంలో ఉన్న ఏపార్టీ కూడా పాఠశాలల అభివృద్ధి కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలో ఛత్రపతి సంభాజీనగర్ నగరంలో శుక్రవారం నిర్వహించిన 'తిరంగా ర్యాలీ' సందర్భంగా అక్కడ వెలిసిన భారీ బ్యానర్లకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని దీప్కే ప్రశ్నించారు. తిరంగా ర్యాలీ నిర్వహించడం మంచిదేనని, కానీ ప్రతి 40–50 అడుగులకు ఒక భారీ బ్యానర్‌ను ఏర్పాటు చేశారని, వాటన్నింటికీ నిధులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. సోమవారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరిచేందుకు దేశవ్యాప్తంగా ప్రచారాన్ని చేపట్టనున్నట్లు సోమవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాలు ఉన్నాయా లేదా అని తల్లిదండ్రులకు సూచించారు. విద్యాసంస్థలను మెరుగుపరిచే బాధ్యతను సర్పంచులు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# ఇప్పుడు 'జెన్ ఆల్ఫా' వంతు : కేజ్రీవాల్

న్యూఢిల్లీ : జెన్‌జెడ్ తర్వాత ఇప్పుడు జెన్ ఆల్ఫా వంతు వచ్చిందని ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాల కోసం ఇప్పుడు జెన్ ఆల్ఫా తమ గొంతుకను వినిపించడం ప్రారంభించిందని శనివారం ఎక్స్ పోస్ట్‌లో వెల్లడించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు ప్రాథమిక సౌకర్యాల కోసం నిరసనలు చేస్తున్నారని, హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్, డెహ్రాడూన్, బార్మర్‌లను ఆయన ఉదహరించారు. అక్కడ విద్యార్థులు మెరుగైన రోడ్లు, తగినంత మంది ఉపాధ్యాయులు కావాలని డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75–80 ఏళ్లు గడిచినా ప్రభుత్వ పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థలో ఉండటం, పైకప్పులు కారుతూ ఉండటం, మరుగుదొడ్లు లేకపోవడం, తాగునీటి కొరత, ఉపాధ్యాయుల కొరత కొనసాగుతుండటం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని అధ్వాన్నమైన పరిస్థితులను ప్రజలు సర్వసాధారణమని భావించి వదిలేశారని, కానీ ఇప్పుడు పిల్లలు ఆ వ్యవస్థను ప్రశ్నిస్తున్నారని కేజ్రీవాల్ పేర్కొన్నారు. పంజాబ్‌లోని తమ పార్టీ ప్రభుత్వం అక్కడి పాఠశాలలను ఎంతగానో మెరుగుపరిచిందని, దీంతో అక్కడి విద్యార్థులు ఇప్పుడు నీట్, జేఈఈ పరీక్షలకు హాజరై డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకుంటున్నారని అన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
ప్రజాగళం
తెలుగు దినపత్రిక

ఆదివారం
16 -08-2026




## ఎడపల్లిలోని జడ్పి ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన సంవత్సరం గౌరవ వేతనం రూ: 78000/-లను అందించిన సర్పంచ్ రాంచందర్.

ఎడపల్లి,ఆగస్టు 15: (ప్రజా గళం) ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పి తెలుగు మీడియం ఉన్నత పాఠశాల అభివృద్ధికి తనవంతుగా ఒక సంవ త్సరం గౌరవ వేతనాన్ని స్థానిక సర్పంచ్ కందగట్ల రాంచందర్ శనివారం ప్రధానోపాధ్యాయులు రవికుమా ర్ కు అందజేశారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకొని గౌరవ వేతనం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ..ఇచ్చిన మాటకు కట్టుబడి సర్పంచ్ గా నాకు వచ్చే సంవత్సర గౌరవ వేతనం 78000/- రూపాయలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల అభివృద్ధి కోసం అందజేయడం జరిగింది అని ఆయన తెలిపారు.దింతో పాఠశాల అభివృద్ధికి ఆర్థిక నిధులు ఇచ్చినందున తనకు ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు.అలాగే పాఠశాలలో పదవ తరగతి ఉత్తమ మార్కులు సాధించిన శ్రీనిధి విద్యార్థినికి 11111/- నగదు బహుమతి ఇవ్వడం జరి గింది అని అయన తెలిపారు.అలాగే ఎస్ఐఆర్ లో చురుకుగా పాల్గొని వారికిచ్చిన టార్గెట్ ని త్వరగా పూర్తి చేసిన దుబాస గంగా ప్రసాద్,బొలిగం వీణ లకు కు బహుమతి ఇవ్వడం జరిగింది అని సర్పంచ్ కందగ ట్ల రాంచందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవికుమార్,లయన్స్ క్లబ్ ప్రతినిధి గంగారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథ్ టవర్స్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



నిజామాబాద్ సిటీ ఆగస్టు 15 (ప్రజాగళం) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ శ్రీనగర్ కాలనీలో గల సాయినాథ్ టవర్స్ అపార్ట్మెంట్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అపార్ట్మెంట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ కమిటీ అధ్యక్షులు కే. వి.రఘు మాట్లాడుతూ, ఎందరో త్యాగ ధనుల పోరాట ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశభక్తి పెంపొందే విధంగా వందేమాతరం గీతాన్ని ఆలపించడం జరిగిందన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంచుకొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ పంద్రాగస్టు వేడుకల్లో అపార్ట్మెంట్ ప్రతినిధులు పెంటూ మోహన్, ప్రశాంత్, రమణ, జనార్ధన్, సత్యనారాయణ, రమేష్, రవి, శారద, రోజా, ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల పార్కులో ఘనంగా జండా పండగ.

### -వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



నిజామాబాద్ సిటీ , ఆగష్టు 15( ప్రజాగళం ) వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ తెలంగాణ అమరవీరుల పార్కులో మొదటిసారిగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ స్రవంతి రెడ్డి జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్ ప్రజలందరికీ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్ సభ్యులకు శాలువాతో సత్కరించారు. జైహింద్, భారత్ మాతాకీ జై అంటూ ఘనంగా నినాదాలు చేశారు.స్వాతంత్రం కోసం పోరాడిన నాయకులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు ఆయుష్ పురుషోత్తం, వినోద్ కుమార్, కొట్టూరు రమేష్, రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, రామరాజు,సిద్ధిరాములు, సాయ గౌడ్, శ్రీనివాస్,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు.

నిజామాబాద్, సిటీ ఆగష్టు 15)( ప్రజాగళం ) శాంతి, అహింస,సాయుధ విప్లవ పోరాట ఉద్యమాలతో ఎందరో మహనీయులు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడడం జరిగిందని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు, ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సవితారాణి అన్నారు.




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.. ఈ సందర్భంగా డాక్టర్ సవిత రాణి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం వందల ఏళ్ల పాటు బానిస సంకెళ్ళ విముక్తి కోసం స్వాతంత్రం నా జన్మ హక్కు అనే నినాదంతో తమ ప్రాణాలను సైతం అర్పించడం వల్ల స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు.. అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడిచి దేశ సమైక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశభక్తి గీతాలతో పలు సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించారు.. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశ్రాంత ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి విజయానందరావు మాట్లాడుతూ 150 సంవత్సరాలకు పైగా బానిస సంకెళ్ల మధ్య దేశ ప్రజలు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు.. అలాంటి సమయంలో శాంతి, అహింస, సాయుధ, విప్లవోద్యమాలతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేసి పోరాటాలు చేయడం జరిగిందన్నారు అలాగే అల్లూరి సీతారామరాజు తుపాకీ కి ఎదురెల్లి మరి పోరాటం చేసి వందేమాతరం అంటూ ప్రాణాలర్పించిన గొప్ప వీరులని కొనియాడారు.. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని నేటి బాలలు, యువత , పెద్దలు ప్రతి ఒక్కరు బాధ్యతగా దేశ సమైక్యత, ప్రపంచ నలుమూలల చాటే విధంగా దేశ గొప్పతనాన్ని తెలియజేసే దిశగా కృషి చేయాలన్నారు.. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మానసిక దివ్యాంగ విద్యార్థులకు అంద విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను శాలువలు జ్ఞాపికాలతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కోశాధికారి తాటి సుధాకర్, జాయింట్ సెక్రెటరీ షేర్ల దయానంద్ , వర్గ సభ్యులు రమణారెడ్డి, లోకల్ కమిటీ చైర్మన్ బాబా గౌడ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ప్రసాద్ , దాత వేదవతి కులకర్ణి, స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు.

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి.- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు.

నిజామాబాద్, ఆగస్టు 15 ( ప్రజాగళం ప్రతినిధి) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఆర్టీసీ, విద్యుత్, పౌర సరఫరాలు, హౌసింగ్ తదితర శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను




అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు, టైం స్కూల్ చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి పి.సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా 80 వ స్వాతంత్ర్యదినో త్సవ వేడుకలు... రెప రెపలాడిన మువ్వన్నెల జెండా...

ఎడపల్లి,ఆగస్టు 15: (ప్రజా గళం) ఎడపల్లి మండలం లోని వివిద గ్రామాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దత్తాద్రి,ఎంపి డిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శంకర్,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ముత్యాల రమ,జాతీయ జెండాను ఎగురవే శారు.స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందగట్ల రాంచందర్ జాతీయ జెండా ఎగు రవేశారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సిద్దిరామేశ్వర్,సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ పోల మల్కారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ దళిత సంఘం ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు.చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో జాతీ య జెండా ఎగురవేశారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ వద్ద సర్పంచ్ కందగట్ల రాంచందర్ జాతీయ పతాకం ఎగురవేశారు.జాతీయ జెండా ఆవిష్కరణకు ముందు కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో డాక్టర్ వినీత్ కుమార్ రెడ్డి,ఐకెపి కార్యాలయంలో ఎపిఎం రాజేందర్,మండల విద్యా శాఖ కార్యాలయంలో ఏంఈ వో శివలింగ్ గాలప్ప,తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గంగాశంకర్,కేజిబివి కళాశాల లో స్పెషల్ ఆఫీసర్ దీపిక జాతీయ జెండా ఎగురా వేశా రు.అంబం(వై)గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గోపరి స్రవంతి సుమన్ జాతీయ జెండా ఆవి ష్కరించారు.ఏఆర్పీ క్యాంప్ లో సర్పంచ్ పురమల్ల వినోద్ కుమార్,బ్రాహ్మణపల్లి గ్రామంలో సర్పంచ్ పురమల్ల హనుమంతు,జైతాపూర్ గ్రామంలో సర్పంచ్ నాగుల రాజు గౌడ్, వడ్డెపల్లిలో సర్పంచ్ కొమ్మెటి సత్యం,ధర్మారంలో సర్పంచ్ సుండు కిషన్,మంగళ్ పాడ్ గ్రామంలో సర్పంచ్ చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్, కుర్నాపల్లిలో సర్పంచ్ పరిగె సాయిలు,ఠాణాకలాన్ లో సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్,జాన్కంపేట్ లో సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్,నెహ్రూన గర్ లో సర్పంచ్ ముస్కాన్ బేగం,పోచారం లో సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్, బాపునగర్ గ్రామ పంచాయ తీ కార్యాలయంలో



సర్పంచ్ నగునూరి అనురాధ రాజశేఖర్ లు త్రివర్ణ పతాకం ఎగురవేసి గౌరవ వంద నం స్వీకరించారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక



# పండుగ వాతావరణంలో అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.





- డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులతో మరింత పారదర్శకత, జవాబుదారీతనం.
- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడి.
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు.

నిజామాబాద్, ఆగస్టు 15 ( ప్రజా గళం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిజామాబాద్ లో శనివారం పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగింది. నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి, జయ జయహే తెలంగాణ గేయాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక స్థోమత కలిగిన వారి తరహాలోనే నిరుపేద కుటుంబాలు కూడా మూడు పూటల అన్నం తినాలనే ఉదాత్తమైన ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. ఇదివరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గత ప్రభుత్వం అందించిన దొడ్డు బియ్యం తినడానికి ఉపయోగపడక 70 శాతం అమ్ముకునే వారని, సబ్సిడీ బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలిపోయేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో పేదలకు ఆహార భద్రత భరోసా ఏర్పడిందని అన్నారు. డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, జవాబు దారీతనం తీసుకువచ్చిందని తెలిపారు. పేదల కోసం ఉద్దేశించిన రేషన్ సన్న బియ్యం ఒక్క గింజ కూడా పక్కదారి పట్టకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. స్మార్ట్ కార్డుల వల్ల లబ్ధిదారులకు రేషన్ పొందడంలో మరింత సౌలభ్యం కలుగుతుందని, ఎక్కడి నుంచి అయినా ఈ కార్డు ద్వారా రేషన్ సరుకులు పొందే వెసులుబాటు లభించిందని అన్నారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. సంక్షేమంతో పాటు మౌలిక వసతులు, వ్యవసాయం, విద్య, ఉపాధి, ప్రజా సేవల రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం నిరంతర కృషిని కొనసాగిస్తోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో 4.77 లక్షల కుటుంబాలకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా ప్రతి కుటుంబానికి పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా ఈ కార్డులను పంపిణీ చేసేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ తొమ్మిది రకాల భద్రతా ప్రమాణాలను జోడిస్తూ డిజిటల్ రూపంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల నకిలీ, బినామీలు, రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని, అర్హులైన వారికి నేరుగా ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతుల సంక్షేమానికి రైతు భరోసా, మహిళలకు అండగా కళ్యాణ లక్ష్మి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు.

గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డుల జారీపై తగిన దృష్టి పెట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టిందని గుర్తు చేశారు. డిజిటల్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలనలో మరో కీలక ముందడుగు వేసిందన్నారు. సాంకేతికత ఆధారిత పాలన ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సరళంగా, పారదర్శకంగా ప్రజలకు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, 2047 నాటికి రైజింగ్ తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డిలు మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన కుటుంబాలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం దక్కేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా అక్రమాలకు తావులేకుండా జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. గత సీజన్ లో ధాన్యం విక్రయాలకు రైతులు ఒకింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, రేషన్ డీలర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



ఎడపల్లి,ఆగస్టు 15: (ప్రజా గళం) ఎడపల్లి మండల కేంద్రంలోని స్థానిక మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సంఘం వద్ద శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్ జాతీయ పతాకం ఎగుర వేసి జాతీయ గీతం ఆలపించి గౌరవ వందనం స్వీకరించారు. ఎందరో మహనీయుల ఉద్య మ,పోరాటం వల్ల మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని,నేడు మనదేశంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా పండుగ వాతావరణంల నిర్వహించుకోవడం జరుగుతుంది అని అయన తెలిపారు.మన దేశాన్ని గౌరవిస్తూ జాతీయ జెండా పండగను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని,జాతి నేతల అడుగు జాడలో నడుద్దామని పిలుపునిచ్చారు.అట్లాగే మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేద్దామని బొబ్బిలి శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్ర మంలో కుల సంఘం ప్రతినిధులు వార్డు సభ్యుడు అరుణ్,ఆకుల సంతోష్,కటకం శంకర్,అల్లాడి శ్రీను, కంజర్ రామకృష్ణ,కంజర్ సత్యనారాయణ,కటకం సుధాకర్,కంజర్ రామకృష్ణ,కంజర్ రవి శంకర్,బర్దిపూర్ ప్రవీణ్,ద్యాకం సాయిరెడ్డి,కంజర్ నాని,తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

### జాతీయ పతాకం ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ అంకు దాము..



బోధన్ ప్రతినిధి,ఆగస్టు 15: (ప్రజా గళం) భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కుని బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివా రం ఘనంగా వేడుకలు నిర్వహించారు.పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ సమీపంలోని నెహ్రూ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ కౌన్సిలర్ అంకు దాము జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించి,స్వాతంత్ర్య సమరయో ధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు పాషా మొయినుద్దీన్,నక్క లింగారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ దేశ అభివృద్ధి,ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. జాతీయ ఐక్యత,దేశభక్తిని చాటుతూ వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

## విద్యార్థులే దేశ భవిష్యత్తు, క్రమశిక్షణ, బాధ్యత, దేశభక్తితో ముందుకు సాగాలి




### ఎన్ సీ సీ జనరల్ కల్నల్ ప్రేమ్ జిత్ నిర్మల హృదయ హై స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ సిటీ,ఆగస్టు 15: (ప్రజా గళం) : విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, క్రమశిక్షణ, బాధ్యత, దేశభక్తితో ముందుకు సాగాలని ఎన్ సీ సీ జనరల్ కల్నల్ ప్రేమ్ జిత్ స్పష్టం చేశారు. శనివారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్మల హృదయ హై స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, క్రమశిక్షణ, ఉత్సాహం వైభవంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎన్ సీ సీ జనరల్ కల్నల్ ప్రేమ్ జిత్ అధికారి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ రెవ డా: యూ . నిర్మల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవ సిస్టర్ సరిత సింగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ రెవ సిస్టర్ ఇన్నాలు, తెలుగు మీడియం ఇన్‌చార్జ్ రెవ సిస్టర్ సుందరి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు తమ శుభాకాంక్షలు అందించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ సీ సీ జనరల్ కల్నల్ ప్రేమ్ జిత్ అధికారి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థినిలు చేసిన మార్చ్‌పాస్ట్ చూపరులకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వివిధ హౌస్‌లకు చెందిన విద్యార్థులు పూర్తి క్రమశిక్షణతో, సమన్వయంతో, ఉత్సాహంతో మరియు దేశభక్తి భావంతో మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్నారు. విద్యార్థుల అడుగుల్లోని సమన్వయం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు దేశభక్తి భావం అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి మార్చ్‌పాస్ట్‌ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కల్నల్ ప్రేమ్ జిత్ మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ, క్రమశిక్షణ, బాధ్యత, దేశభక్తి, నైతిక విలువలు మరియు సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ ప్రతిభను దేశ ప్రగతికి వినియోగించాలని సూచించారు.పాఠశాల సుపీరియర్ తన సందేశంలో స్వాతంత్ర్యం మనకు అందించిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుచేస్తూ, విద్యార్థులు ప్రేమ, ఐక్యత, సేవాభావం మరియు మంచి పౌరసత్వాన్ని జీవితంలో ఆచరించాలని ప్రేరేపించారు. సమాజానికి సేవ చేయడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నిజమైన గౌరవం ఇవ్వాలని సూచించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రెవ సిస్టర్ సరిత సింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్సిసి ఇతర సహపాఠ్య కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని సమగ్ర వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. “మన దేశం మన గర్వం మన బాధ్యత మన భవిష్యత్తు” అనే స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, భారతీయ సంస్కృతి , జాతీయ ఐక్యతను అద్భుతంగా ప్రతిబింబించాయి. విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్యాలు, సంగీత ప్రదర్శనలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులు, అతిథులు మరియు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానంగా మార్చ్ ఫాస్ట్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనలను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు మరియు సందర్శకులు హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఆస్వాదించారు. ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభించింది.విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది సమష్టి కృషి, అంకితభావం మరియు సమన్వయంతో ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విజయవంతంగా, చిరస్మరణీయంగా ముగిశాయి.

## ప్రెస్ క్లబ్ భవనంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆర్మూర్, ఆగస్టు 15:(ప్రజగళం) : ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగా మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం చేశారు. బ్రిటిష్ వారి కబంధహస్తాల నుంచి దేశాన్ని విముక్తి చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు సాత్ పుతే శ్రీనివాస్,మాజీ నవనాథపురంప్రెస్ క్లబ్ అధ్యక్షులు మంచిర్యాల నరేందర్ ప్రధాన కార్యదర్శి మ్యాకల దినేష్, చిన్న, రాజేందర్, చక్రి, సాయి ప్రణీత్, షికారి శ్రీనివాస్, యయాపై, చరణ్ గౌడ్, వెంకటేశం, సుదర్శన్, అరుణ్, క్రాంతి, శ్రావణ్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com